


# మహిళలకు కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

08



ప్రజాజ్యోతి
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
మంగళవారం 25 నవంబర్ 2025 | పేజీలు : 10




# భవన కార్మికులకు భద్రతా పథకాలపై 10 రోజుల అవగాహన సదస్సు ప్రారంభం

- సామాజిక భద్రత పథకాలతో కూడిన గోడ ప్రతిని ఆవిష్కరించిన మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

02




# కొత్త తండా గ్రామ కంఠం భూముల పునరుద్ధరణకు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి హామీ...

02



## టెట్ మినహాయింపు కోరకు ఎం.పి మల్లురవికి తపస్ వినతి

**నాగర్ కర్నూల్ (టౌన్): నవంబర్ 24 ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాగర్ కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్.మల్లు రవి కి టెట్ పై రానున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో 2009 సంవత్సరానికి ముందు నియామకమైన ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఉండే విధంగా పార్లమెంటులో ప్రస్తావించి ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై పార్లమెంటులో అమెండ్మెంట్ చేసే విధంగా చూడాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, నాయకులు నాగరాజు,లక్ష్మణ్, విజయ్ రెడ్డి, ప్రదీప్ తిరుపతి రెడ్డి శ్రవణ్ కుమార్ రెడ్డి, రాజశేఖర్ రావ్ తదితరులు పాల్గొన్నాము.

# ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం వద్దు

### కలెక్టర్ విజయేందిర బోయి స్పష్టమైన హెచ్చరిక

### 112 ఫిర్యాదులు స్వీకరించిన ప్రజావాణి - పెండింగ్ కేసులు రేపటికే పరిష్కరించాల్సిందిగా స్పష్టమైన ఆదేశాలు



మహబూబ్ నగర్ నవంబర్ 24 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్ నగర్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 112 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. ప్రజల నుండి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ మీటింగ్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజలు తమ అర్జీలను కలెక్టర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్‌లకు అందజేశారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని సంబంధిత శాఖలకు కలెక్టర్ స్పష్టమైన సూచనలు ఇచ్చారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పూర్తి సన్నద్ధతతో ఉండాలని కూడా అధికారులను అప్రమత్తం చేశారు.

రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ మూడు నెలలపాటు పెండింగ్‌గా ఉన్న ప్రజావాణి ఫిర్యాదులను రేపటిలోగా పూర్తిగా పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా సి.ఎం. ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం కొనసాగితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి, ఆర్.డి.ఓ నవీన్, నగర పాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి సహా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భవన కార్మికులకు భద్రతా పథకాలపై 10 రోజుల అవగాహన సదస్సుల ప్రారంభం

**మహబూబ్ నగర్ నవంబర్ 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )** తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న సామాజిక భద్రతా పథకాలను ప్రతి కూలీకి చేరువ చేయడానికి, 10 రోజులపాటు నిర్వహించనున్న "అవగాహన సదస్సులు - సంక్షేమ పథకాలు" కార్యక్రమానికి సోమవారం ప్రారంభం లభించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో అవగాహన కోసం రూపొందించిన గోడ ప్రతిని ఆవిష్కరించారు.

**సంక్షేమ బోర్డు కూలీల కోసం అమలు చేస్తున్న ప్రధాన పథకాలు:**

ప్రమాద మరణ సహాయం రూ.10,00,000, సహజ మరణ సహాయం రూ.2,00,000, వైకల్య సహాయం రూ.5 లక్షల వరకు, పెళ్లి కానుక రూ.30,000, ప్రసూతి సహాయం రూ.30,000, హాస్పిటలైజేషన్ రిలీఫ్ రోజుకు రూ.300, నమోదు లేని కార్మికుల మరణాలకు ప్రత్యేక సహాయం రూ. 50,000, ఈ సదస్సులు నవంబర్ 24 నుంచి డిసెంబర్ 3 వరకు నిర్వహించబడనున్నట్లు ఉప కార్మిక కమిషనర్ ఎన్. చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. ప్రతిరోజూ అవగాహన సెషన్‌లు, మొబైల్ యాప్ డెమోలు, రిజిస్ట్రేషన్ - రెన్యువల్ కౌంటర్లు, బయోమెట్రిక్ వెరిఫికేషన్, కాంట్రాక్టర్లు మరియు యూనియన్లతో సమావేశాలు, నిర్మాణ ప్రాజెక్టుల్లో ఫీల్డ్ సందర్శనలు, కార్మికుల ఫిర్యాదుల స్వీకరణ చేపడతారని వివరించారు.

కూలీలకు పథకాలపై పూర్తి అవగాహన పెంచి, ప్రతి లబ్ధి దారునికి ప్రభుత్వ సహాయం చేరేలా చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్, సహాయ కార్మిక కమిషనర్ ఎండి అల్తాఫ్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త తండా గ్రామ కంఠం భూముల పునరుద్ధరణకు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి హామీ...

**జడ్చర్ల, నవంబర్ 24, ప్రజా జ్యోతి**

కొత్త తండా గ్రామ కంఠం భూములను అక్రమార్కుల చర నుంచి విడిపించి తండావాసులకు కేటాయిస్తామని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. జడ్చర్ల మండలం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరం ముందు గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో, కొత్త తండా గ్రామపంచాయతీ ప్రజలతో కలిసి విశాల నిరసను ధర్నా కార్యక్రమం నిర్వహించారు. గ్రామ కంట భూములను కబ్జాదారులు తప్పుడు రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించి, ఎటువంటి అధికార అనుమతులు లేకుండా దౌర్జన్యంగా ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్న నేపథ్యంలో, వాటిని తక్షణమే తొలగించి గ్రామ భూములను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. గ్రామ ప్రజల హక్కులను కాపాడాలని, కబ్జాదారుల చెరనుండి భూములను విడిపించాలని కోరుతూ ఈ నిరసన ప్రదర్శన సాగింది. ఈ ఘటనపై స్పందించిన జడ్చర్ల శాసన సభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి గారు, కబ్జాదారుల అక్రమాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలని, కొత్త తండా కంట భూములు సహా నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ భూమిని రక్షించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్, తహసిల్దార్‌కు కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో పాటు, ఇకపై ఇటువంటి ఆక్రమణలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్త్యావత్ రమేష్ నాయక్, నేనవత్ చందర్ నాయక్, కిషన్ నాయక్, కడవత్ ఉమ్లి నాయక్, తార్య నాయక్, రవి నాయక్, హరీష్ నాయక్, రాము నాయక్, రాజు నాయక్, ఆనంద్ నాయక్, నారాయణ నాయక్, మంజు నాథ్, నేనవత్ రాము నాయక్, రవి నాయక్, విష్ణు నాయక్, రమేష్ నాయక్, నర్య నాయక్, పన్ని బాయి, బద్ది బాయి, సక్రీ బాయి, రంగ బాయి, సోమని, దేవి బాయి, బుజ్జి బాయి, సరోజ, ఇమ్లి బాయి, కవిత, పీరీ బాయి, మంగి బాయి, అనిత, హస్లి, కమల, వాలి బాయి, లలిత, శారద బాయి, సువా బాయి, లక్ష్మి బాయి, లచ్చి బాయి, సోనా బాయి, శాంతి బాయి, సరిత తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో ప్రాథమిక సభ్యత్వ నమోదు ప్రారంభం

**-ప్రభుత్వ ఉద్యోగులు సభ్యత్వ నమోదు చేసుకోవాలి**

**-టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు బావండ్ల వెంకటేష్**



జాయింట్ సెక్రెటరీ చెన్న కేశవులు,బిజినపల్లి అధ్యక్షుడు కళ్యాణ్ కృష్ణారావు,ఇరిగేషన్ శాఖ సిబ్బంది,టిఎన్జీవోలు తదితరులు పాల్గొన్నారు.

**నాగర్ కర్నూల్ (టౌన్): నవంబర్ 24(ప్రజా జ్యోతి)** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని నీటిపారుదల శాఖలో టీఎన్జీవో ప్రాథమిక సభ్యత్వ నమోదు 2025-26 కార్యక్రమం ప్రారంభించినట్లు జిల్లా అధ్యక్షులు బావండ్ల వెంకటేష్,జిల్లా కార్యదర్శి షర్ఫుద్దీన్ లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న శాఖల నాన్ గెజిటెడ్ ఉద్యోగులు 2025-26 సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరు తీసుకోవాలని తద్వారా ఉద్యోగ సంరక్షణకు పయోగపడుతుందని భావాండ్ల వెంకటేష్ అన్నారు.యూనిట్ సెక్రటరీ సురేష్ కుమార్,జిల్లా కోశాధికారి యాదగిరి,జిల్లా

# బొల్లారం గ్రామంలో ప్రజానాట్యమండలి గ్రామ కమిటీ ఎన్నిక

## రాష్ట్ర కమిటీ సభ్యులు కాకం ఆంజనేయులు



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో సోమవారం రోజు ప్రజానాట్యమండలి కళాకారుల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు కాకం ఆంజనేయులు ప్రజానాట్యమండలి వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెమోని శివ, సహాయ కార్యదర్శి కురుమయ్య ఉపాధ్యక్షులు వెంకటస్వామి అదే విధంగా జిల్లా కమిటీ సభ్యులు తిరుపతయ్య మరియు సురేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజానాట్య మండలి యొక్క విశిష్టతను, నిరంతరం అది ఏవిధంగా ప్రజల కొరకు పాటుపడుతుందో,అనేక అంశాలపై ప్రజలకు ఎట్లా చైతన్యం రగిలిస్తుందో వివరించారు. అదేవిధంగా జిల్లా కార్యదర్శి మల్లెమోని శివ మాట్లాడుతూ ప్రజానాట్యమండలి కళాకారులు నిత్యం ప్రజల్లో ఉంటూ వారిని చైతన్య పరుస్తూ అవినీతికి దోపిడీకి వ్యతిరేకంగా ఉండాలని అనునిత్యం ప్రజల పాటే పాడాలని సూచిస్తూ ప్రజానాట్యమండలి భవిష్యత్తు కర్తవ్యాలను తీర్మానించడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బొల్లారం గ్రామ కమిటీకి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ప్రజానాట్యమండలి బొల్లారం గ్రామ కమిటీ అధ్యక్షుడు కె.మహేష్, కార్యదర్శి కె.సురేష్,ఉపాధ్యక్షుడు కృష్ణయ్య, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు.గ్రామ కమిటీ సభ్యులు వై నాగరాజు, వి.కురుమయ్య, ఎన్. మధు, కె.శ్రీకాంత్ ,వి.వినోద్ ,కె.రంగస్వామి ,కె.రాణి ,వి.వెంకటమ్మ ,వి బాలపీరు,వి బాలపీరు,కె.పరమేష్, వి.క్రాంతి కుమార్ ,కె చంద్రశేఖర్, బి.నవీన్ ,ఎం.కార్తీక్ ,కె.వరుణ్,వి.లోకేష్ ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మరియు కమిటీ సభ్యులు ప్రజానాట్యమండలి భవిష్యత్తు కర్తవ్యాలను తీర్మానించుకోవడం జరిగింది వారు అన్నారు.

# కోట్లాధిపతులుగా మహిళలు ఎదగాలి

## కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం చీరల పంపిణీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్

**నర్వ నవంబర్ 24 ప్రజా జ్యోతి** కోటీశ్వరులుగా ప్రతి మహిళలు ఎదగా లనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ అన్నారు, సోమవారం నర్వ మండల మహిళా సమాఖ్య భవనంలో ఏర్పాటు చేసిన ఇందిరా శక్తి మహిళా సంబురాల సందర్భంగా, అధికారుల ఆధ్వర్యంలో మహిళ సంఘాలకు చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు, గత ప్రభుత్వంలో మహిళలకు పంపిణీ చేసిన నాణ్యతలేని చీరలను పొలాలకు జంతువుల బెదడకు పంట పొలాలకు భద్రతగా పనికి వచ్చాయే తప్ప ఏ ఒక్క మహిళ కూడా టీసీలను కట్టుకున్న దాఖలాలు లేవు అన్నారు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక డిజైన్ తో తయారు చేయించిన ఈ మంచి చీరలను ఆడపడుచులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు, నర్వ మండలంలోని 6,124 మంది మహిళలు ఉన్నప్పటికీ, 5140మందికి చీరల పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు, ప్రత్యేక నిధులతో మహిళా సంఘాల అభివృద్ధికి నిధులను కేటాయిస్తుందన్నారు, అంతకంటే ముందు ఏపీఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ ఏందిరా మహిళా శక్తి సంబరాల సందర్భంగా మండలానికి ఒక కోటి 84 లక్షల రూపాయల నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు, ఈ నిధులను అత్యంత నిరుపేద కుటుంబాల సభ్యులకు జీవనోపాధి చిన్న తరహా పరిశ్రమల కు అర్హులైన వారికి అందించి వారిని ఆర్థికంగా ఎదిగేలా దోహదపడతాయన్నారు, మహిళా సంఘాల సభ్యులు స్కిల్ డెవలప్మెంట్ యూనిట్ల ద్వారా పంపిణీ చేసి వారికి ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడతాయి అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తాసిల్దార్ మల్ రెడ్డి, ఏవో అఖిల రెడ్డి, మండల మహిళా సమాఖ్య సభ్యులు, కవిత, రోజా, సంతోష, సీసీ గంగాధర్, సిబ్బంది అమృత, రాము, వివో ఏలు, జాలి కురుమన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కృష్ణారెడ్డి, శరణప్ప, శ్రీనివాస్ రెడ్డి వేగవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సుధాకర్ రెడ్డి, పాల్గొన్నారు







# గ్రామ అభివృద్ధి కోసం ముందుకు వచ్చిన మంద ప్రవీణ్ రెడ్డి

**వంగూర్ నవంబర్24( ప్రజా జ్యోతి)** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల పరిధిలోని చౌదరిపల్లి గ్రామంలో సోమవారం వర్షాల కారణంగా రోడ్లన్నీ కొట్టుకపోవడంతో, సీసీ రోడ్ల వెంట గుంతల గుంతలు కావడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యలను గ్రామ కార్యదర్శి దృష్టికి తీసుకు వెళ్లడంతో వారు గ్రామపంచాయతీలో నిధులు లేవని తేల్చి చెప్పడం జరిగింది. దాంతో గ్రామ మంద ప్రవీణ్ రెడ్డి సమస్యలు పరిష్కరించడానికి ముందుకు రావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామానికి తన వంతు సాయం చేయడానికి ఎప్పుడు వెనకాడనని, గ్రామ అభివృద్ధి కోసం జెసిబి, డోజర్, ట్రాక్టర్ల,సహాయంతో గ్రామంలో మట్టిని పోయించారు. కార్యక్రమంలో మంద ప్రవీణ్ రెడ్డి ,గ్రామ కార్యదర్శి గంగారం, మహేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వరాల గ్రామంలో మహిళా సంఘాలకు చీరల పంపిణీ చేసిన నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ.




**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్** మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో 700 మందికి పైగా మహిళా సంఘాల సభ్యులకు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ ఏపిఎం మద్దిలేటి గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు చీరల పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 9 వ తేదీ వరకు ప్రతి మహిళ సంఘం సభ్యులకు చీరల పంపిణీ చేయడం జరుగుతుంది అని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘాల అధ్యక్షురాలు పాటిమిని నాగేశ్వరమ్మ పెబ్బేటి తిరుపతమ్మ ,బుక్ కీపర్ మధుగని నాగయ్య ,కట్ట వరప్రసాద్,గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ సంబంధం కోసం భార్య హత్య హన్వాడ కేసులో భర్తకు జీవిత ఖైదు

మహబూబ్ నగర్ నవంబర్ 24 ( ప్రజా జ్యోతి బ్యూరో ) హన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన భార్య హత్య కేసులో ప్రధాన నిందితుడు మిర్యాల రాములు (ఏ 1) కు ప్రిన్సిపాల్ సెషన్స్ జడ్జ్ కల్యాణ్ చక్రవర్తి జీవిత ఖైదు మరియు రూ.2,000 జరిమానా విధిస్తూ సోమ వారం తీర్పు ప్రకటించారు. అక్రమ సంబంధం నేపథ్యంలో భార్య భీమమ్మ (46) ను 2023 జనవరి 25/26 తేదీలలో రాములు సైకిల్ హ్యాండిల్‌తో దారుణంగా హతమార్చినట్లు దర్యాప్తులో తేలింది.మద్యం కారణంగా మరణించింది అని అబద్ధ ప్రచారం చేయడానికి ప్రయత్నించిన నిందితుడి వాదనను పోస్ట్‌మార్టం నివేదికలు ఖండించాయి. ఉపసర్పంచ్ ముందు చేసిన ఎక్స్ట్రా జుడిషన్ కన్ఫెషన్, నిందితుడు చూపించిన ప్రదేశంలో స్వాధీనం చేసుకున్న సైకిల్ వంటి సాక్ష్యాలు కేసులో కీలకంగా నిలిచాయి. ఏ 2 ఎరుకలీ మంగమ్మ కూడా హత్యకు ప్రేరేపించినట్లు నిర్ధారణ అయింది.కేసు దర్యాప్తు విజయవంతంగా పూర్తి చేసిన ఐఓలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు స్టాఫ్‌ను జిల్లా ఎస్పీ దరావత్ జానకి ప్రత్యేకంగా అభినందించారు.

## గోవర్ధనగిరి గ్రామంలో 2 వ వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రజావాణిలో వినతిపత్రం.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో 2 వ వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని గ్రామ రైతులు జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభికి సోమవారం రోజు ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వరి సాగు ఆయకట్టు ఎక్కువగా ఉండటం వల్ల ఐకెపి ఒక్క కొనుగోలు సెంటర్ ఏర్పాటు చేయడం వల్ల రైతులకు కొనుగోలు ఆలస్యం అవుతుందని పేర్కొన్నారు. 2 వ సెంటర్ ఏర్పాటు చేస్తే రైతులకు ఇబ్బందులు ఉండవని దీంతో రైతులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రైతులు తెలుగు హనుమంతు, శంకర్, వెంకటరామిరెడ్డి, కుమ్మరి హనుమంతు తదితరులున్నారు.



# అక్రమ మట్టి తరలింపు పై ప్రజావాణిలో ఫిర్యాదు



అడ్డాకుల. నవంబర్ 24 (ప్రజా జ్యోతి) మండల పరిధిలోని శాఖాపూర్ శివారులో ఉన్న 74 సర్వేనెంబర్ ద్వారా అనుమతులు తీసుకొని పక్కనే ఉన్న ప్రభుత్వ భూమి నుండి అనుమతులు లేకుండా టిప్పర్ల ద్వారా ఎర్రమట్టిని వివిధ కంపెనీలకు అక్రమంగా తరలిస్తున్నారని ఆర్టిఐ యాక్టివిటీస్ జిల్లా అధ్యక్షులు మంగరాయి వెంకటేష్ సోమవారం ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ కు మధుసూదన్ నాయక్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా " ప్రజా జ్యోతి" తో ఆయన మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన శాఖపూర్ నుండి గుడిబండకు అనుమతులు తీసుకున్నారని, అనుమతులు పూర్తయిన తర్వాత ఈనెల 21వ తేదీన మండల కేంద్రంలోని ఎస్.ఎస్.వి కంపెనీకి ఐది తిప్పల ద్వారా అక్రమంగా మట్టిని తరలించారని ఈ విషయం గురించి మైనింగ్ ఏడి అడ్డాకుల తహసీల్దార్ కు సమాచారం ఇచ్చిన ఎలాంటి ఫలితం లేదని వాపోయారు. ఈనెల 21వ తేదీ నుండి డిసెంబర్ రెండవ తేదీ వరకు 74 సర్వే నెంబర్ నుండి మట్టి తరలింపుకు అనుమతులు ఉన్నాయని, టిప్పర్ ల వే బిల్లులో మాత్రం మైనింగ్ శాఖ అధికారుల సంతకాలు లేకుండా మట్టిని తరలించారని ఆరోపించారు. 24 సర్వే నెంబర్ పేరుతో గుట్టపై నుండి అక్రమంగా ఎన్ని క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించారో తనిఖీ చేసి, మట్టిని తరలించిన టిప్పర్లు, మట్టిని తరలించిన కాంట్రాక్టర్, మట్టిని నిల్వ చేసుకున్న ఎస్. ఎస్. వి కంపెనీ యజమానులపై కేసులు నమోదు చేసి, ఫైన్ వేసి, డబ్బులు రికవరీ చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. దీనికి స్పందించిన అడిషనల్ కలెక్టర్ తక్షణమే ఎంక్వయిరీ చేసి చర్యలు తీసుకోవాలని మైనింగ్ అధికారులను ఆదేశించినట్లు మంగరాయి వెంకటేష్ వివరించారు.

# వడ్డీ లేని రుణాల మహోత్సవం

### స్థానిక ఎమ్మెల్యేల చేతుల మీదుగా పంపిణీ

### మహిళలకు వడ్డీలేని రుణాలు

### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ నవంబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా మహిళల ఆర్థిక సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి ఈ కార్యక్రమాన్ని కొల్లాపూర్, నాగర్ కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి వంటి నాలుగు ప్రధాన నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక స్థితిని మెరుగుపరచడాన్ని అత్యంత ప్రాధాన్యంగా చూస్తోందని తెలిపారు. ప్రతి మహిళను కోటీశ్వరురాలిగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. మహిళలు స్వయం సమృద్ధి సాధిస్తేనే గ్రామాలు, నగరాలు, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయి, రాష్ట్ర ప్రభుత్వం అందుకే వడ్డీ లేని రుణాల రూపంలో అందిస్తున్నాం అని చెప్పారు.మహిళల స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ప్రత్యేకంగా నిధులు కేటాయించింది. దీనిలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాకు మొత్తం 9 కోట్లు 57 లక్షల రూపాయలు విడుదల చేయబడినట్లు వెల్లడించారు. ఈ నిధులను మహిళల వ్యాపార అభివృద్ధికి, చిన్న చిన్న ఆర్థిక కార్యకలాపాలకు సాయం అందించే లక్ష్యంతో పంపిణీ చేయనున్నారు. రేపు ఉదయం 11 గంటలకు అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. రుణాల పంపిణీతో పాటు, మహిళలు అభివృద్ధి చెందడానికి అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు కూడా అందజేయనున్నట్లు జిల్లా అధికారులు తెలిపారు.

# నర్సింగ్ కాలేజ్ కి మనీషా మహేశ్వరి పేర్లు పెట్టాలి

**గద్వాల (ప్రజా జ్యోతి) నవంబర్ 24:**
త్వరలో గద్వాల్ జిల్లాలో ప్రారంభం కానున్న ప్రభుత్వ నర్సింగ్ కాలేజి కొత్త బిల్డింగ్ కి యాక్సిడెంట్లో మరణించిన మనీషా, మహేశ్వరి పేర్లు పెట్టాలి అని సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు గద్వాల్ ప్రభుత్వ నర్సింగ్ కాలేజ్ లో చదువుతూ ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన నర్సింగ్ విద్యార్థినులు మనీషా మరో మహేశ్వరి లు మనకు ఎప్పుడు గుర్తు ఉండాలని సోమవారం ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. నర్సింగ్ విద్య ను అభ్యసించి ఎందరో రోగుల ప్రాణాలు కాపాడాల్సిన వారి ఇద్దరూ ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమైన విషయమని నర్సింగ్ కాలేజ్ లో లైబ్రేరీ కి లేదా హాస్టల్ కి వీరి ఇద్దరు పేర్లు పెట్టడం వల్ల వారిని చిరకాలం మనం గుర్తించుకున్నవాళ్లం అవుతామని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ కి డాక్టర్ ప్రేమ్ తెలిపారు.





## ఇందిరమ్మ చీరలతో మహిళల ఆనందం

### షేక్ సర్వరాజ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు

**కృష్ణ నవంబర్ 24/(ప్రజాజ్యోతి)** కృష్ణ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏపీఎం వారి సహకారం తో మండల సమాఖ్య మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మార్వో శ్రీనివాస్ , ఎంపీడీవో విజయలక్ష్మి , మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాజప్ప గౌడ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షు షేక్ సర్వరాజ్, కృష్ణ గ్రామ అధ్యక్షులు సిద్రాం ,వివోఏ లక్ష్మి బాయ్, మాజీ సర్పంచ్ రాధ, ఆర్ ఐ శ్రీనివాస్, జిపిఓ తిరుపతి రెడ్డి జిపి కార్యదర్శి నర్సింహ, ఈరన్న, తిమ్మన్న, మహేష్, మహిళలు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతుల పనులకు భూమి పూజ...

**కల్వకుర్తి నవంబర్ 24( ప్రజా జ్యోతి):** ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధి 9వ వార్డులోని కుర్మిద్ద రోడ్డు కుంగిపోయి అధ్వానంగా మారింది..నిత్యం ఆ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు, పంట పొలాల వ్యవసాయ రైతులు కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. ఇటీవల కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు కాలనీవాసులతో పాటు కుర్మిద్ద గ్రామ ప్రజలు రోడ్డు అధ్వాన పరిస్థితిని కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికు వివరించారు.తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రోడ్డు మరమత్తు పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. సోమవారం పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ భూమి పూజ చేసి రోడ్డు మరమ్మత్తు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా కల్వకుర్తి మున్సిపాలిటీ 9వ వార్డు కాలనీవాసులు,కుర్మిద్ద గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికు కృతజ్ఞతలు, తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల శ్రీనివాస్ రెడ్డి,నాయకులు చిన్న రాంరెడ్డి,పాండురంగారెడ్డి, కాలనీవాసులు సుధాకర్, రంగయ్య,పెద్ద వెంకటయ్య, బాలరాజు,వెంకటయ్య, లింగం,ప్రసాద్,లక్ష్మణ్,శ్రీను, తిరుపతయ్య,తదితరులు పాల్గొన్నారు.



# రైతులు లాభం పొందే అవకాశాలు

### మామిడి రైతులకు మామిడికాయలకు కట్టుకునే కవర్ల అవగాహన కల్పిస్తున్న అగ్రికల్చర్ అధికారులు

**కొల్లాపూర్ నవంబర్ 24 ప్రజా జ్యోతి** మామిడి రైతులకు మామిడికాయలకు కవర్లు కట్టుకుని అవగాహన కల్పిస్తున్న అగ్రికల్చర్ అధికారులు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు కుడికిల్ల సింగల్ విండో డైరెక్టర్ జూపల్లి రఘుపతిరావు కొల్లాపూర్ తాలూకా పరిధిలో కుడికిల్ల గ్రామంలోని మంత్రి జూపల్లి కృష్ణారావు.ఆదేశానుసారం సోమవారం రోజు కుడికిల్ల రైతు వేదిక లో ఏర్పాటు చేసినటువంటి రైతు మామిడి తోట దిగుబడిరావాలని రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమాలకు. జూపల్లి రఘుపతి రావు మామిడి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.పలు సుచనాలు చేశారు మొక్క నుంచి పూత అలాగే కాయ ఏ దశలో వస్తది సరైన సమయంలో వాటికి సంబంధించిన పలు రకాల సూచనలను తెలియజేశారు అలాగే ఈ మధ్యకాలంలో చాలా రకాల కంపెనీలకు సంబంధించిన మందులు అందుబాటులోకి వచ్చినవి వాటిని రైతులు అధిక మొత్తంలో వాడి మంచి దిగుబడులు లేక నష్టపోతున్నారు, కావాల్సినంత వాడకుండా ఎక్కువ మొత్తంలో వాడి రైతులు పెద్ద మొత్తంలో నష్టపోతున్నారని సంబంధిత అధికారులకు అక్కడికి వచ్చిన అధికారులకు ఇట్టి విషయాన్ని తెలియజేశారు, సరైన సమయంలో మందులు వాడక రైతులు చాలా నష్టపోతున్నారు అని అగ్రికల్చర్ అధికారులకు తెలియజేశారు రైతులు ఎటు వెళ్లకుండా బయట దొరికే కల్తి మందులకు పోకుండా గవర్నమెంట్ కు సంబంధించిన అగ్రికల్చర్ సార్ వారిని సంప్రదించి కావలసినంత



మందులు వాడితే రైతులు లాభం పొంది అవకాశాలు ఎక్కువగా ఉంటాయి అలాగే ఈరోజు అగ్రికల్చర్ అధికారులు రైతులకు పలు సూచనలు చేశారు. అవి చాలా అద్భుతంగా రైతుకు మేలు చేసే విధంగా ఉన్నవి రానున్న.రోజుల్లో కూడా ఇలాగే రైతులకు మెయిల్ చేయాలని కోరారు ఈ గవర్నమెంట్ కూడారైతుల పట్ల అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుంది జూపల్లి రఘుపతిరావు తెలియజేశారు.తదనంతరం మామిడి రైతులకు మామిడికాయలకు కట్టుకునే కవర్లను జూపల్లి రఘుపతిరావు చేతుల మీదగా లబ్ధిదారులకు అందజేశారు ఎవరికైనా మామిడికాయ సంబంధించిన కవర్లు కావాల్సిన వారు ఉంటే కొల్లాపూర్ అగ్రికల్చర్ లక్ష్మణ్ సార్ ని కలిసి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా జూపల్లి రఘుపతిరావు తెలియజేశారు.కార్యక్రమంలో అగ్రికల్చర్ కు సంబంధించిన అధికారులు, గ్రామ రైతులు తదితరులు ఉన్నారు.

# రెండు గ్రామాలలో శంకుస్థాపన అభివృద్ధి ఏ గ్రామం వైపు

**అమరగిరి గ్రామంలో శంకుస్థాపన**

**మల్లేశ్వరం గ్రామంలో శంకుస్థాపన**

**అమరగిరి ఐలాండ్ వెల్నెస్ రిట్రీట్ ప్రాజెక్టుకు 45 కోట్ల 85 లక్షలు**

**కేంద్ర ప్రభుత్వము సాంక్షన్ చేస్తే**

**ఏ గ్రామం వైపు అభివృద్ధి మంత్రి జూపల్లి చెప్పాలి**

**ఆకునమోని భరత్ యాదవ్ భారతీయ జనతా పార్టీ గ్రామ యువ నాయకులు**

**కొల్లాపూర్ నవంబర్ 24 ప్రజా జ్యోతి.** అమరగిరి ఐలాండ్ వెల్నెస్ రిట్రీట్ ప్రాజెక్టు 45 కోట్ల 84 లక్షలు కేంద్ర ప్రభుత్వం శాంక్షన్ చేస్తే మీరు టూరిజం శాఖ మంత్రిగా ఉండి అమరగిరి గ్రామానికి వచ్చి శంకుస్థాపన చేసి మరల మల్లేశ్వరం గ్రామానికి వెళ్లి అక్కడ శంకుస్థాపన చేశారుఎందుకోసం ఎవరికోసం మా అమరగిరి మీద ఎందుకు అంత వివక్షత చూపిస్తున్నారు.మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రజా పాలన అని చెపుతూనే గత ఫిబ్రవరిలో బీటీ రోడ్డు శంకుస్థాపన చేసి కూడా ఇప్పటివరకు ఎలాంటి పనులు స్టార్ట్ కాకుండా ఉన్నది.మరి మీరు మంత్రిగా ఉండి కూడా మరొక సారి మల్లేశ్వరం గ్రామానికి శాంక్షన్ చేయొచ్చు కదా!ఇప్పుడు మా అమరగిరిది మాకు కావాలని అమరగిరి ఐలాండ్ వెల్నెస్ రిట్రీట్ సెంటర్ మాది



మాకు పనులు స్టార్ట్ చేస్తారని మంత్రిగారిని, అధికారులను కోరుతున్నాం.లేని యెడల అమరగిరి గ్రామం నుంచి వచ్చి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం.ఆకునమోని భరత్ యాదవ్ భారతీయ జనతా పార్టీ యువ నాయకులు అమరగిరి గ్రామ ప్రజలు మా గ్రామానికి కావాలని కొనియాడారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన నాయకులు

**కల్వకుర్తి నవంబర్ 24 ప్రజా జ్యోతి** ఆమ్రాబాద్ మండలంలోని చెంచుగూడాలలో బిర్సా ముండ 150వ జయంతి ఉత్సవాలను నిర్వహించడానికి వెళ్తున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు ను భారతీయ జనతా పార్టీ కల్వకుర్తి మున్సిపాలిటీ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ ఆధ్వర్యంలో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తల సమక్షంలో కొత్త చౌరస్తాలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ్ నాయక్, నాగర్ కర్నూలు జిల్లా బిజెపి అధ్యక్షులు వేముల నరేందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ, కల్వకుర్తి తాలూకా ఇంచార్జ్ ఎన్.ఎం కల్వకుర్తి తాలూకా ఇంచార్జ్ యేన్నం శేఖర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్,సూర్య కృష్ణ గౌడ్,జంగయ్య యాదవ్, పాలకూర రవి గౌడ్,బీజేవైఎం నాయకులు ధన్నోజు నరేష్ చారి,వెల్దండ మండల




అధ్యక్షులు యాదగిరి,పి ఏ సీ యస్ వైస్ చైర్మన్ శ్యామ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండోజు గంగాధర్, పట్టణ ఉపాధ్యక్షులు కొల్లూరు శ్రీధర్,పట్టణ ప్రధాన కార్యదర్శి నాప శివ, పట్టణ కార్యదర్శి తగుళ్ల వెంకటేష్ యాదవ్,జంపుల్లశ్రీను,దామర్ల శేఖర్, తోడేటి అరవింద్ రెడ్డి,వాకిటి శ్రీకాంత్, శ్రీకాంత్,అఖిల్ పాల్గొన్నారు.



## నల్లకుంట శివాలయం పునఃనిర్మాణానికి దాత గార్లపాడు కృష్ణారెడ్డి దంపతుల ఉదార విరాళం

గద్వాల నవంబర్ 24(ప్రజా జ్యోతి ప్రతినిధి):జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల పట్టణంలో నల్లకుంట శివాలయం పునఃనిర్మాణ పనులలో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన దాత గార్లపాడు కృష్ణారెడ్డి,వారి దంపతులు శివుని పూజల్లో పాల్గొని తీర్థప్రసాదం స్వీకరించారు.ఆలయ పునఃనిర్మాణం కొరకు గర్భగుడి మరియు ఆలయ ఆవరణలో గ్రానైట్ ఫ్లోరింగ్ కోసం మొత్తం దాదాపు రెండు లక్షల రూపాయల విలువైన గ్రానైట్ బండలను తమ స్వంత విరాళంగా అందజేస్తామని దాత కృష్ణారెడ్డి మనస్ఫూర్తిగా ప్రకటించారు.దాత దంపతుల సేవాభావాన్ని గుర్తిస్తూ నల్లకుంట శివాలయ కమిటీ సభ్యులు మరియు పూజారి శర్మ,వారికి చిరు సత్కారం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు.శివయ్య వారి కుటుంబంపై ఎల్లప్పుడూ కృప,కటాక్షాలు ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ పులిపాటి వెంకటేష్,ఉపాధ్యక్షులు వెంకట్ రాములు టీచర్,గుమ్మడం గోపాలు,పరమాల రామ్ రెడ్డి,నల్లారెడ్డి,కోశాధికారి శాసనూరు నాగరాజ్ శెట్టి,కార్యదర్శులు కటికే బాలాజీ,సోనీ వెంకటేష్,రాజు వాల్మీకి, అల్లంపల్లి వెంకటేష్,కురువ భాస్కర్ అలాగే మహిళా భక్తులు సహా అనేక మంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదం స్వీకరించారు.

## జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం



కృష్ణ, నవంబర్, 24 (ప్రజాజ్యోతి) నారాయణ పేట జిల్లా కృష్ణ మండలంలో 13 గ్రామ పంచాయతీలకు పాత రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించాలని , ఆయ గ్రామాల ప్రజలు సోమవారం కలెక్టరేట్ లో వినతి పత్రం సమర్పించారు. గత 2019 సంవత్సరంలో స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలలో కుల పద్ధతిన చూసుకుంటే మండలంలో జనరల్ సీట్లు ఆరు బీసీ కులం మునకు, ఐదు ఎస్సీ కులమునకు ,రెండుగా గ్రామ పంచాయతీలకు గాను రిజర్వేషన్ ఇవ్వడం జరిగినది అని పేర్కొన్నారు.ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల నేపథంలో ఎస్సీ కేటగిరీలకు సంబంధించి ఒక స్థాన మనకు మాత్రమే రిజర్వేషన్ ఇవ్వడం జరిగినది కావున గతంలో మాదిరిగానే మా యొక్క కృష్ణ మండలానికి రెండు గ్రామ పంచాయతీలకు ఎస్సీ రిజర్వేషన్ ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పాత పద్ధతిలో రిజర్వేషన్లు ప్రకటించాలని కోరారు. మాజీ ఎంపీపీ లింగప్ప, కున్ని పల్లె సురేష్, ఎంపిటిసి నాగప్ప, కర్ను బసవరాజు, హుసేనప్ప, డీలర్ శీను, తేజ, చందు ,హనుమంతు, తదితరులు, పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తరలింపు పై ప్రజావాణిలో ఫిర్యాదు

అడ్డాకుల. నవంబర్ 24 (ప్రజా జ్యోతి) మండల పరిధిలోని శాఖాపూర్ శివారులో ఉన్న 74 సర్వేనెంబర్ ద్వారా అనుమతులు తీసుకొని పక్కనే ఉన్న ప్రభుత్వ భూమి నుండి అనుమతులు లేకుండా టిప్పర్ల ద్వారా ఎర్రమట్టిని వివిధ కంపెనీలకు అక్రమంగా తరలిస్తున్నారని ఆర్టిఐ యాక్టివిటీస్ జిల్లా అధ్యక్షులు మంగరాయి వెంకటేష్ సోమవారం ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ కు మధుసూదన్ నాయక్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా " ప్రజా జ్యోతి" తో ఆయన మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన శాఖాపూర్ నుండి గుడిబండకు అనుమతులు తీసుకున్నారని, అనుమతులు పూర్తయిన తర్వాత ఈనెల 21వ తేదీన మండల కేంద్రంలోని ఎస్.ఎస్.వి కంపెనీకి



ఐది టిప్పల ద్వారా అక్రమంగా మట్టిని తరలించారని ఈ విషయం గురించి మైనింగ్ ఏడి అడ్డాకుల తహసీల్దార్ కు సమాచారం ఇచ్చిన ఎలాంటి ఫలితం లేదని వాపోయారు. ఈనెల 21వ తేదీ నుండి డిసెంబర్ రెండవ తేదీ వరకు 74 సర్వే నెంబర్ నుండి మట్టి తరలింపుకు అనుమతులు ఉన్నాయని, టిప్పర్ ల వే బిల్లులో మాత్రం మైనింగ్ శాఖ అధికారుల సంతకాలు లేకుండా మట్టిని తరలించారని ఆరోపించారు. 24 సర్వే నెంబర్ పేరుతో గుట్టపై నుండి అక్రమంగా ఎన్ని క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించారో తనిఖీ చేసి, మట్టిని తరలించిన టిప్పర్లు, మట్టిని తరలించిన కాంట్రాక్టర్, మట్టిని నిల్వ చేసుకున్న ఎస్. ఎస్. వి కంపెనీ యజమానులపై కేసులు నమోదు చేసి, ఫైన్ వేసి, డబ్బులు రికవరీ చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. దీనికి స్పందించిన అడిషనల్ కలెక్టర్ తక్షణమే ఎంక్వయిరీ చేసి చర్యలు తీసుకోవాలని మైనింగ్ అధికారులను ఆదేశించినట్లు మంగరాయి వెంకటేష్ వివరించారు.

# మహిళల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

అడ్డాకుల. నవంబర్ 24 (ప్రజా జ్యోతి) మహిళల అభివృద్యే ప్రభుత్వ లక్ష్యమని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం అడ్డాకుల, మూసాపేట, భూత్పూర్ మండలాలలో పర్యటించి మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, తెలిపారు. మహిళల శ్రేయస్సు కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని, వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాలకు అమ్మ ఆదర్శ పాఠశాల నిర్వహణ, పెట్రోల్ బంకులు, ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, మహిళ క్యాంటీన్లు, వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్లు, ఇలా ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా మహిళలను ఆర్థికంగా ముందుకు తీసుకెళుతున్నామని అన్నారు. ప్రజాపాలన రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరపున ఆడబిడ్డలకు చీర పెట్టి గౌరవించాలని భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో కోటి మంది ఆడ బిడ్డలకు కోటి చీరలు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, తెల్ల రేషన్ కార్డ్ ఉండి 18 ఏళ్ల పూర్తి అయిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్



శేఖర్, ఎం.పి.ఓ విజయ్ కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు రాములు, ఆజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్, డిసిసి కార్యదర్శులు గంగుల విజయ మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, దేవరకద్ర నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, మండల అధ్యక్షులు తోట శ్రీహరి, మాజీ ఎంపీపీ నాగార్జున రెడ్డి, వైస్ ఎంపీపీ రాధిక, మాజీ ఎంపీటీసీ శకుంతలమ్మ, రాచాల మాజీ సర్పంచ్ తిరుపతయ్య యాదవ్, అడ్డాకుల పట్టణ అధ్యక్షులు పరుశు రాములు, నాయకులు దశరథ రెడ్డి, గంగుల శ్రీనివాస్ రెడ్డి, వేగనాథ్, హర్షవర్ధన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, బుచ్చన్న గౌడ్, రాములు, ప్రతాప్ రెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మహిళలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదల మెరుగైన వైద్యానికి ఎంతో తోడ్పాటు..

## తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి...

**కల్వకుర్తి నవంబర్ 24( ప్రజా జ్యోతి ):** పేద ప్రజల మెరుగైన వైద్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో తోడ్పాటునందిస్తుందని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల ద్వారా కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండలం అంకమోనీ కుంట గ్రామానికి చెందిన సంజయ్ రెడ్డికు మంజూరైన 37,500/- రూపాయల చెక్కును సోమవారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి లబ్ధిదారుని కుటుంబసభ్యులకు అందజేశారు.ప్రత్యేక చొరవ తీసుకొని మెరుగైన వైద్యానికి ఆసుపత్రికి చెల్లించిన డబ్బులను సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల ద్వారా మంజూరు చేయించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డికు ఈ సందర్భంగా లబ్ధిదారుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, కలకొండ మాజీ సర్పంచ్



పవన్ కుమార్,వెల్దండ మాజీ ఉప సర్పంచ్ నిరంజన్,ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సురమల్ల సుభాష్,బిఆర్ఎస్ పార్టీ తలకొండపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,నాయకులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ లేని రుణాల పంపిణీ : భట్టి విక్రమార్క ఆదేశాలు



## ఘనంగా ఖాజా బందే నవాజ్ ఉర్సు ఉత్సవాలు,,

**కృష్ణ నవంబర్ 24 (ప్రజాజ్యోతి)**
కృష్ణ మండలం మురహరి దొడ్డి గ్రామంలో ఖాజా బందే నవాజ్ ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. దర్గాలో ముతవల్లులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దీపారాధన చేశారు. దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చివరి రోజు ముగింపు వేడుకలను కుల, మతాలకు అతీతంగా ఘనంగా నిర్వహించారు దర్గా వరకు వాయిద్యాలు పాదయాత్ర ద్వారా ముందుకు సాగారు భక్తులు అడుగడుగునా కొబ్బరికాయలు, పూలమాలలు వేసి, కొబ్బరికాయ, కొట్టి ఆశీర్వాదం పొందారు భక్తుల ప్రజలకు ఊదుపోగా పెడుతూ చందనం రాస్తూ ఆశీర్వాదం అందించారు ఈ కార్యక్రమంలో ఉర్సు కమిటీ సభ్యులు స్థానికులకు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ రవి ఆధ్వర్యంలో ఆడపడుచులకు చీరల పంపిణీ



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 24**
:జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం కేంద్రంలో సోమవారం రోజు గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జోగుల రవి పాల్గొని ఆడపడుచులకు చీరలు పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటుచేసిన చీరల పంపిణీ కార్యక్రమం చాలా సంతోషంగా ఉందని ప్రతి ఇంటి ఆడపడుచులు అందరికీ ప్రతి అమ్మకు, చెల్లికి,అక్కకు ఇంద్రమ్మ చీరలు ఎంతో బాగున్నాయని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల అధ్యక్షురాలు క్రోడా లక్ష్మి,గ్రామ పంచాయతీ కార్యదర్శి రంగన్న,ఎర్రవల్లి గ్రామ పెద్దలు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ వల్ల బీసీలకు అన్యాయం



వెల్దండ (ప్రజా జ్యోతి) నవంబర్ 24: వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో 10 వార్డులు ఉండగా, బీసీలకు ఒకటే వార్డ్ కేటాయించడం చాలా అన్యాయం. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో టికెట్లు ఇస్తామని చెప్పి, ప్రస్తుతం బీసీలకు ఉన్న 26% ఓటుకు సంబంధించిన పెద్దాపురం గ్రామపంచాయతీ వార్డులో ఒకే వార్డ్ కేటాయించడం వల్ల బీసీలను ఘోరంగా అవమానించడం జరిగింది. బీసీ రిజర్వేషన్లతో బీసీలకు అన్యాయమే జరిగిందని దుర్గపురం యాదయ్య అన్నారు. వెంటనే బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

**మహబూబ్ నగర్ నవంబర్ 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
రాష్ట్ర వ్యాప్తంగా వడ్డీ లేని రుణాల పంపిణీని నవంబర్ 25వ తేదీన ఏకకాలంలో నిర్వహించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా ఏర్పాట్లు చేయాలని, మంత్రులు%-%ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుని ముందుగానే సంబంధిత సమాచారం అందించాలని ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మరియు సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్‌లను ఆదేశించారు. రుణ పంపిణీ కార్యక్రమానికి మండల, గ్రామ సమాఖ్యల నాయకులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన సూచించారు.
గత ప్రభుత్వం వడ్డీ లేని రుణ పథకాన్ని నిర్లక్ష్యం చేసినప్పటికీ, ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే దాన్ని పునరుద్ధరించి మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంచిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రెండు, మూడు దఫాల్లో రుణాలు పంపిణీ చేసిన ప్రభుత్వం, నేడు మరొక భారీ దఫా రుణాలు అందించనుందని తెలిపారు.
ఇందిరమ్మ చీరల పంపిణీని జిల్లా యంత్రాంగం అద్భుతంగా నిర్వహించిందని, మంచి నాణ్యత గల చీరలు అందడంతో



మహిళలు ఎంతో ఆనందం వ్యక్తం చేశారని భట్టి విక్రమార్క ప్రశంసించారు. ప్రత్యేక శ్రద్ధతో ప్రతి గ్రామానికి చీరలు చేరేలా చేసిన జిల్లా కలెక్టర్లను ఆయన అభినందించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సీతక్క, ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, సందీప్ కుమార్ సుల్తానియా, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ తదితర అధికారులు పాల్గొన్నారు. మహబూబ్ నగర్ నుంచి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డీఆర్డీఓ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రాల్లో నేడు వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రారంభం

## - 9155 సంఘాలకు రూ.10.49 కోట్లు - పండుగ వాతావరణంలో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశాలు

మహబూబ్ నగర్ నవంబర్ 24 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో నేడు స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు దిశానిర్దేశాలు జారీ చేశారు.
సోమవారం సాయంత్రం సచివాలయం నుండి మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్‌తో కలిసి ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాల పంపిణీపై సమీక్ష జరుగగా, ఈ నెల 25వ తేదీన అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కార్యక్రమాన్ని ఏకకాలంలో నిర్వహించాలని ఆదేశించారు.
వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ విజయేందిర బోయి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని, వారికి ముందస్తుగా సమాచారం అందించాలన్నారు.
జిల్లాలోని 9155 స్వయం సహాయక సంఘాలకు మొత్తం రూ.10 కోట్లు 49 లక్షల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయనున్నట్లు వివరించారు. మహిళా సాధికారతను బలోపేతం చేసే కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, అందుకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించాలన్నారు. మండల, గ్రామ మహిళా సమాఖ్యల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**ప్రదేశాల వారీగా పంపిణీ కేంద్రాలు:**
జడ్చర్ల నియోజకవర్గం: ఎంపిడివో కార్యాలయం %-% గ్రీవెన్స్ హాల్, దేవరకద్ర నియోజకవర్గం: దేవరకద్ర పట్టణం %-% శ్రీనివాస్ ఫంక్షన్ హాలు (కోయిల్ సాగర్ రోడ్), మహబూబ్ నగర్ నియోజకవర్గం: శిల్పారామం ఆడిటోరియం (మినీ ట్యాంక్ బండ్)
ఈ కేంద్రాల్లో ఆయా శాసన సభ్యులు స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ సంఘం విదాధికారులు, మండల మహిళా సమాఖ్య ప్రతినిధులకు చెక్కులను అందజేయనున్నారు.
ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డీఆర్డీఓ నర్సింహులు, జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## మిత్ర - స్ఫూర్తి ఫ్రేమ్స్ పోస్టర్ ఆవిష్కరణ

**కల్వకుర్తి, నవంబర్ 24 (ప్రజా జ్యోతి):**
విద్యా రంగంలో కృషి చేసిన మహనీయుల ఫోటో.. బయోగ్రఫీ ని ఫోటో ఫ్రేమ్స్ రూపంలో పాఠశాల లోని ప్రతి తరగతి గదిలో ఏర్పాటు చేయడం మిత్ర స్ఫూర్తి ఫ్రేమ్స్ ప్రధాన ఉద్దేశ్యం అని మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా మిత్ర స్ఫూర్తి ఫ్రేమ్స్ పోస్టర్లు ను సోమవారం జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే మహనీయుల జీవన స్ఫూర్తి, చరిత్ర, ధర్మం, సేవా భావం వంటి విలువలను లోతుగా తెలుసుకుని భవిష్యత్తులో సమాజం పట్ల బాధ్యతగల పౌరులుగా ఎదగడం 'మిత్ర స్ఫూర్తి ఫ్రేమ్స్' యొక్క లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్ నేత సభ్యులు పాల్గొన్నారు.





## ప్రజావాణికి 141 ఫిర్యాదులు

**గద్వాల నవంబర్ 24(ప్రజా జ్యోతి ప్రతినిధి)**
:ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మొత్తం 141 అర్జీల్లో,106 అర్జీలు రెండు పడకల ఇండ్లకు సంబంధించగా,మిగతా 35 అర్జీలు రెవెన్యూ మరియు ఇతర విభాగాలకు సంబంధించి స్వీకరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలకు మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఆర్థిక సహాయం...

**కల్వకుర్తి నవంబర్ 24( ప్రజా జ్యోతి):**
కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామానికి చెందిన బచ్చలకూర గెలవమ్మ, తోటపల్లి గ్రామానికి చెందిన అయిల దశరథం,లు అనారోగ్యంతో బాధపడుతు ఇటీవల మరణించారు.స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా సోమవారం విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుల కుటుంబసభ్యులను ఫోన్లో పరామర్శించారు.ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుల కుటుంబసభ్యులకు బిఆర్ఎస్ పార్టీ నాయకుల చేతుల తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి, తాళ్ళ సురేష్ గౌడ్,కంపిల్లా భీమ్,దారమోని గణేష్, వర్కాల దేవయ్య, అయిల్ల శేఖర్ గౌడ్,ఈశ్వరయ్య, వెంకటయ్య,మల్లేష్,రత్నం, కృష్ణయ్య,దేవయ్య,గోపాల్,మల్లయ్య,మల్లేష్,సంజీవ్,పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వలక్ష్యం

**హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్**

**మంగళవారం (25వ తేదీ) రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ లేని రుణాల పంపిణీని నిర్వహిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు.**




**నాగర్ కర్నూల్ నవంబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలోని కోటి మహిళలకు కోటీశ్వరులు చేయడమే ఏకే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి సహకరిస్తున్నారని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్, దేవ సహాయం, సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ మంత్రులు, ఎమ్మెల్యేలకు ముందుగానే సమాచారం అందించడం ద్వారా వారితో సమన్వయం చేసుకుంటూ, అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో గ్రాండ్ ఏర్పాట్లను నిర్ధారించాలని ఆయన ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్‌లను ఆదేశించారు.మండల సమాఖ్యలు, గ్రామ సమాఖ్యల నాయకులు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో జరుగుతున్న వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇప్పటికే రెండు మూడు దశల్లో వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశామని, 25వ తేదీన మహిళా సంఘాలకు మరో పెద్ద ఎత్తున పంపిణీ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లు చీరల పంపిణీ కార్యక్రమాన్ని అద్భుతంగా అమలు చేయడం పట్ల డిప్యూటీ సీఎం ప్రశంసలు వ్యక్తం చేశారు. ప్రతి మండలం నుండి తమకు సానుకూల నివేదికలు వచ్చాయని ఆయన అన్నారు. ఆకర్షణీయమైన డిజైన్లతో కూడిన అధిక నాణ్యత గల చీరలు అందుకోవడం పట్ల మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారని ఆయన అన్నారు. ప్రతి గ్రామానికి ఇందిరమ్మ చీరలను ప్రత్యేక శ్రద్ధ మరియు సమన్వయంతో విజయవంతంగా పంపిణీ చేసినందుకు అన్ని జిల్లా కలెక్టర్లను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఉప ముఖ్యమంత్రితో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాలో చేపట్టిన ఏర్పాట్లు, చేపట్టనున్న చర్యలు, కార్యక్రమాల పురోగతి గురించి వివరించారు. చీరల పంపిణీ మరియు వడ్డీ లేని రుణాల కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా, పారదర్శకంగానిర్వహించేందుకు అన్ని శాఖలు సమిష్టిగా పనిచేస్తున్నాయనిని వేదించారు. జిల్లాలోని మహిళల కోసమని ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ కార్యక్రమాలను అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల పరిధిలోని అన్ని మండలాల్లో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంను 100 శాతం విజయవంతం గా నిర్వహించేందుకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించినట్లు కలెక్టర్ వివరించారు. చీరల పంపిణీలో ఎలాంటి లోపాలు లేకుండా, ప్రతి అర్హత కలిగిన మహిళకు చీర అందేలా పక్షపాత రహితంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన మహిళా సంఘాల సభ్యులైన ప్రతి ఒక్కరికీ ఈ చీరల పంపిణీ జరగనున్నట్లు స్పష్టం చేశారు. జాబితాలు సిద్ధం చేయడం, పంపిణీ కేంద్రాల ఏర్పాటు, అవసరమైన రవాణా, స్టాక్ మానిటరింగ్ వంటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.

మంగళవారం జిల్లాలో మహిళల ఆర్థిక సాధికారత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి అధికారులకు దిశా నిర్దేశాలు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతంగా జరిగేలా అని చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ ఉప ముఖ్యమంత్రి కి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో నాగర్ కర్నూల్ అదనపు కలెక్టర్ దేవ సహాయం, పి డి ఆర్ డి ఏ చిన్న ఓబులేసు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వరి కొనుగోలు వేగవంతం

**రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి : అడిషనల్ కలెక్టర్**

**190 కేంద్రాల్లో 140కి ధాన్యం చేరిక 3,902 మంది రైతులకు రూ.18.80 కోట్లు జమ**



**మహబూబ్ నగర్ నవంబర్ 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, సివిల్ సప్లై అధికారులు మరియు రైస్ మిల్లుల యాజమాన్యం సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ స్పష్టం చేశారు. సోమవారం తన ఛాంబర్‌లో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్, జిల్లా మేనేజర్ రవి నాయక్, డీసీవో, డీఆర్డీవో సూపరింటెండెంట్లు మూర్తి, రాజశేఖర్, ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్‌లతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో మొత్తం 190 వరి కొనుగోలు కేంద్రాల్లో 140 కేంద్రాలకు ఇప్పటికే ధాన్యం చేరిక జరిగినట్లు తెలిపారు. ఇప్పటివరకు 3,902 మంది రైతుల నుండి వరి సేకరణ జరగగా, రూ. 18.80 కోట్లు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. ప్రతి రోజు సాయంత్రం వరి కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ఎంత ధాన్యం తరలించబడిందన్న వివరాలను పై అధికారులకు తప్పనిసరిగా పంపాలని సూచించారు. రైతులు తెచ్చే ధాన్యాన్ని సక్రమంగా పరిశీలించి, వారి బ్యాంకు అకౌంట్ వివరాలను ట్యాబ్‌లో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నమోదు చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. రైస్ మిల్లుల యాజమాన్యం కూడా రైతులు తెచ్చే దొడ్డి వడ్లను సకాలంలో తీసుకోవాలని, మిల్లుల కార్యకలాపాలను నిరంతరం పరిశీలించాలని పౌర సరఫరాల అధికారులు, డీసీవో, డీఆర్డీవో మరియు ఎన్ఫోర్స్‌మెంట్ సిబ్బందికి సూచనలు జారీ చేశారు.

# కాంగ్రెస్ లో చేరికల జోరు

## -మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో చేరికలు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 24** :అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రం నుండి మండల అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో పల్లె నిర్మల రాజు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది వారికి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ సంపత్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. సంపత్ కుమార్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి స్థానిక ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ పార్టీ అందరికీ స్వాగతం పలుకుతుంది. అని గ్రామాల్ని అభివృద్ధి చేసుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా గ్రంధాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు ఎర్రవల్లి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సోమనాద్రి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

## - వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 24 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలన్నింటిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ముందుకెళుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. సోమవారం పెద్దమందడి మండలం చీకరుచెట్టు తండా గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యాలయాలు ఏర్పాటు చేయడంతో గ్రామ పాలన నిరాటంకంగా కొనసాగుతుందని గ్రామాల అభివృద్ధి దేశాభివృద్ధి కి నాందిగా ఉంటాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో గ్రామాలు నిర్వీర్యం అయిపోయాయని ఆయన అన్నారు. నేడు ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామీణ అభివృద్ధి పనులు నిరాకంగా కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రాధాకృష్ణ, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, రమేష్ గౌడ్, ఎంపీడీవో, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## దామరగిద్ద ఇంచార్జ్ ఎస్సై సురేష్



**దామరగిద్ద నవంబర్ 24(ప్రజాజ్యోతి):** యువత భవిష్యత్తును దెబ్బతీస్తున్న డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాల ప్రమాదాలపై సోమవారం దామరగిద్ద ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దామరగిద్ద ఇంచార్జ్ ఎస్సై సురేష్ మాట్లాడుతూ డ్రగ్స్ ఒక వ్యక్తిని మాత్రమే కాదు ఒక కుటుంబాన్ని ఒక సమాజాన్ని కూడా నాశనం చేస్తాయి. యువత ధ్యాసను చదువుల నుంచి తప్పదోవ పట్టించి జీవనాన్ని చీకటిలోకి నెడతాయి అని హెచ్చరించారు. మత్తు పదార్థాలు శారీరక మానసిక ఆరోగ్యంపై కలిగించే ప్రభావం వాటి వలన కలిగే వ్యసనం చట్టపరమైన శిక్షలు భవిష్యత్‌లో వాటి వల్ల నశించే అవకాశాల గురించి వివరంగా అవగాహన కల్పించారు. యువత ఎల్లప్పుడూ మంచి స్నేహితులను ఎంచుకోవాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మీ జీవితాన్ని మార్చేది మీ నిర్ణయాలు మత్తు పదార్థాలు కాదు అని డ్రగ్స్‌కు నో చెప్పగల ధైర్యమే నిజమైన యూత్ పవర్ అని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అట్టి సమాచారం తెలిస్తే పోలీసులకు ఇవ్వాలని లేదా 1908 టోల్ ఫ్రీ నెంబర్ లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ పోలీసు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరునాంపల్లి బిజెపి కార్యకర్తలు బిఆర్ఎస్ లో చేరిక



## నాసిరకమైన ఇందిరమ్మ చీరలు.. ఇంద్రమ్మ చీరలకు మహిళలు లొల్లి .. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

**కొల్లాపూర్ నవంబర్ 24 ప్రజా జ్యోతి** మండల కేంద్రం భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు భీరం హర్షవర్ధన్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కరరావు ఆధ్వర్యంలో తిరునాంపల్లి బిజెపి కార్యకర్తలు 30 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పది సంవత్సరాల పరిపాలనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పది సంవత్సరాలు కొనసాగించిన భారత రాష్ట్ర సమితి పార్టీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదని అందులో భాగంగా రైతుల నోట్ల మట్టి కొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్య పరంగా విద్యార్థుల భవిష్యత్ ఆటాడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి దగ్గర్లో ఉన్న లోకల్ బాడీ ఎన్నికల్లో ప్రతి గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీని మా కార్యకర్తలు ఓడిస్తామని రోజురోజుకు కార్యకర్తలపై జరుగుతున్న ఆగడాల పైన ఆరు గ్యారెంటీ ల పైన రైతు రుణమాఫీ మహాలక్ష్మి పథకం పొలం బంగారు అన్నింటి పైన గ్రామాలలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీని పతనం చేయడానికి మా కార్యకర్తలు ముందున్నారు తీర్నాంపల్లి గ్రామస్తులు తెలిపారు. కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ. అధికార పార్టీ నాయకులు రెండు సంవత్సరాలు వరగపెట్టిందేమీ లేదు అంతే కాకుండా నియోజక వర్గంలో పల్లెల్లో ఇంద్రమ్మ చీరలు కార్యక్రమం చేపట్టి అందులో భాగంగా మహిళా సంఘాల గ్రూపులో ఉన్న వారికి చీరలు మాత్రమే ఇవ్వడము అంతేకాకుండా గ్రూపులో లేని వారికి ఇవ్వకుండా గ్రామాలలో మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి దగ్గర్లో లోకల్ బాడీ ఎన్నికల్లో మహిళలు బుద్ధి చెబుతారు.దసరా పండుగకు చేనేత కార్మికుల నుంచి తయారు చేయించిన పంచకుండా ఇప్పుడు లోపల బాడీ ఎన్నికలు ఉన్నందున మహిళలకు చీరలు ఇచ్చి ఓట్లు దొంగలించుకోవాలని ప్రయత్నాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సమాధానం చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయి.అయితే ఈ చీరలు మాత్రం కేవలం మహిళా సంఘంలో ఉన్న మహిళలకు ఇవ్వడం అనేది మరి దారుణం బతుకమ్మ చీరలు కొల్లాపూర్ నియోజక వర్గ మంత్రి ఇవ్వాలనుకుంటే ప్రతి ఒక్క మహిళకు చీరలు పంపిణీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీరం హర్షవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మభ్యపెట్టడానికి మరొక్కసారి లోకల్ బాడీ ఎలక్షన్స్ పేరుతో మోసం చేయడానికి చీరల పంపిణీ కార్యక్రమానికి తెర లేపారని అధికార పార్టీ నాయకులు చేస్తున్న అరాచకాలను ఎండగట్టారు.మీకు నిజంగా మహిళల పైన చిత్తశుద్ధి ఉంటే ప్రతి ఒక్క మహిళకు నాణ్యతతో కూడిన చీరలు పంపిణీ చేయాలని ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా 420 హామీలు ఆరు గ్యారెంటీ ల పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే మహాలక్ష్మి స్కీం కింద 2500 రూపాయలు మరియు కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం కచ్చితంగా ఇవ్వాలని మాజీ శాసనసభ్యులు హర్షవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల మరియు టౌన్ నాయకులు, తీర్నాంపల్లి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన నాయకులు

**కల్వకుర్తి నవంబర్ 24 ప్రజా జ్యోతి**
అమ్రాబాద్ మండలంలోని చెంచుగుడాలలో బిర్సా ముండ 150వ జయంతి ఉత్సవాలను నిర్వహించడానికి వెళ్తున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు ను భారతీయ జనతా పార్టీ కల్వకుర్తి మున్సిపాలిటీ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ ఆధ్వర్యంలో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తల సమక్షంలో కొట్ర చౌరస్తాలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ్ నాయక్, నాగర్ కర్నూలు జిల్లా బిజెపి అధ్యక్షులు వేముల నరేందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ, కల్వకుర్తి తాలూకా ఇంచార్జ్ ఎన్.ఎం కల్వకుర్తి తాలూకా ఇంచార్జ్ యేన్నం శేఖర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్,సూర్య కృష్ణ గౌడ్,జంగయ్య యాదవ్, పాలకూర రవి గౌడ్,బీజేవైఎం నాయకులు ధన్నోజు నరేష్ చారీ,వెల్దండ మండల అధ్యక్షులు యాదగిరి,పి ఏ సీ యస్ వైస్ చైర్మన్ శ్యామ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండోజు గంగాధర్, పట్టణ ఉపాధ్యక్షులు కొల్లూరు శ్రీధర్,పట్టణ ప్రధాన కార్యదర్శి నాప శివ, పట్టణ కార్యదర్శి తగుళ్ల వెంకటేష్ యాదవ్,జంపుల శ్రీను,దామర్ల శేఖర్, తోడేటి అరవింద్ రెడ్డి,వాకిటి శ్రీకాంత్, శ్రీకాంత్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్ర - స్ఫూర్తి ఫ్రేమ్స్ పోస్టర్ ఆవిష్కరణ

**కల్వకుర్తి, నవంబర్ 24 (ప్రజా జ్యోతి):**
విద్యా రంగంలో కృషి చేసిన మహనీయుల ఫోటో.. బయోగ్రఫీ ని ఫోటో ఫ్రేమ్స్ రూపంలో పాఠశాల లోని ప్రతి తరగతి గదిలో ఏర్పాటు చేయడం మిత్ర స్ఫూర్తి ఫ్రేమ్స్ ప్రధాన ఉద్దేశ్యం అని మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా మిత్ర స్ఫూర్తి ఫ్రేమ్స్ పోస్టర్స్ ను సోమవారం జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే మహనీయుల జీవన స్ఫూర్తి, చరిత్ర, ధర్మం, సేవా భావం వంటి విలువలను లోతుగా తెలుసుకుని భవిష్యత్తులో సమాజం పట్ల బాధ్యతగల పౌరులుగా ఎదగడం 'మిత్ర స్ఫూర్తి ఫ్రేమ్స్' యొక్క లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్ నేత సభ్యులు పాల్గొన్నారు.




## బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల నవంబర్ 24(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
తెలంగాణ భవన,ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి లో అర్హులైన కార్మికులందరూ తమ పేర్లను నమోదు చేసుకుని,బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.సంక్షేమ మండలి బీమా పెంపు అవగాహన సదస్సు కార్యక్రమం కు సంబంధించిన కరపత్రాలు, గోడపత్రికలను సోమవారం కలెక్టర్ చాంబర్లో సంబంధిత అధికారులతో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మీగతంలో సహజ మరణం పొందిన కార్మికులకు రూ. లక్ష బీమా అందుతుండగా, ప్రస్తుతం రూ.2 లక్షల బీమా డబ్బులు ఇవ్వడం రుగుతుందన్నారు.ప్రమాదవశాత్తు మరణించే వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.6 లక్షల నుంచి రూ.10 లక్షలకు బీమా పెంచడం జరిగిందన్నారు.సహజ మరణానికి సంబంధించి లేబర్ గుర్తింపు కార్డు, ఆధార్ ఒరిజినల్ కార్డు, మరణ ధ్రువీకరణ పత్రం, నామిని ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం కాపీ,ప్రమాద మరణానికి సంబంధించి అదనంగా ఎఫ్ఐఆర్ కాపీ,పోస్టుమార్టం రిపోర్టును మీ%-%సేవ ద్వారా దరఖాస్తు చేసుకుని, లబ్ధి పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారి వేణుగోపాల్, అబ్రహం పాల్గొన్నారు.



# మన ఊరు మన బాధ్యత

### గ్రామ అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసంప్రజల వద్దకే

### ఆకునమోని చంద్రయ్య యాదవ్ సామాజిక నాయకులు





**కొల్లాపూర్ నవంబరు 24 ప్రజా జ్యోతి** పట్టణ కేంద్రం రామాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర కూరగాయల మార్కెట్ కు వచ్చిన మహిళా మణులతో సమావేశమై మహిళా మణులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాన్ని వివరించి తెలియజేస్తూ.ఆకునమోని చంద్రయ్య యాదవ్ సామాజిక నాయకులు మహిళా మణులతో మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ గత శాసనసభ ఎన్నికలకు ముందు శాసనసభ ఎన్నికలలో ప్రత్యేకించి మహిళలు కాంగ్రెస్ పార్టీ అస్తం గుర్తుపై ఓటు వేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తే అధికారంలోకి వచ్చిన వెంబడే మహిళా మణులకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ 18 సంవత్సరాలు నుండి 58 సంవత్సరాల లోపు మహిళలందరికీ నెలకి 2,500 రూపాయలు ఆర్థిక సహాయం నూతనంగా వివాహం చేసుకున్న వధువు కుటుంబ సభ్యులకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలకు చేయూత పెన్షన్ 2000 రూపాయల నుంచి 4000వేల రూపాయలకు పెంచి ఇస్తామనిఇతర ప్రాంతాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు స్కూటీలు ఇస్తామని మాయమాటలు చెప్పి రాష్ట్రంలోని మెజార్టీ మహిళలతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత 18 సంవత్సరాల నుండి 58 సంవత్సరాల లోపు మహిళలకు నెలకు 2500 ఇస్తామని చెప్పిన రూపాయలను, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలకు చేయూత పింఛన్ 2000 రూపాయల నుంచి 4000 వేల రూపాయలను, నూతన వధువు కుటుంబ సభ్యులకు తులం బంగారం ఇతర ప్రాంతాలలో విద్యను అభ్యసించే విద్యార్థినులకు ఇస్తామని చెప్పిన స్కూటీలను ఇవ్వకుండా రాష్ట్రంలో ఉన్న మహిళలను మోసం చేసి ప్రభుత్వ ఖజానా కి భారం కాని ఉచిత బస్సు ప్రయాణం అరకొరగా 500 రూపాయల సిలిండర్ల కార్యక్రమాన్ని నిర్వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకుంటుందని మహిళా మనులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆకునమోని చంద్రయ్య యాదవ్ సామాజిక నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీని విమర్శించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 24 నెలలు కావొస్తోంది.24 నెలలకు 18 సంవత్సరాల నుండి 58 సంవత్సరాలలోపు మహిళలకు ఒక్కో నెలకు 2500 రూపాయల చొప్పున 24 నెలలకు 60 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ బాకీ పడింది.వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలకు చేయూత పెన్షన్ నెలకు 2000వేల రూపాయల చొప్పున 24 నెలలకు 48 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ బాకీ పడింది.24 నెలల్లో నూతనంగా వివాహం చేసుకున్న వధువు కుటుంబ సభ్యులకు తులం బంగారం రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ బాకీ పడింది ఇతర ప్రాంతాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ స్కూటీ బాకీ పడింది కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ 18 సంవత్సరాల నుండి 58 సంవత్సరాల లోపు మహిళలకు 60 వేల రూపాయల బాకీని వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలకు 48 వేల రూపాయల బాకీ ని చెల్లించడంతోపాటు ఈ 24 మాసాలలో నూతనంగా వివాహం చేసుకున్న వధువు కుటుంబ సభ్యులకు తులం బంగారం ఇచ్చి మరియు ఇతర ప్రాంతాలలో విద్యను అభ్యసించే విద్యార్థినులకు స్కూటీలను పంపిణీ చేసిన తర్వాతనే రేపు జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికలలో ఓట్లు అడగడానికి మహిళ మనుల ముందుకు రావాలని లేని పక్షంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ముక్కు నేలకు రాసి మహిళ మనులకు క్షమాపణ చెప్పాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి సూచన చేయడం జరిగింది అలా కాకుండా ఇందిరమ్మ చీరలు ఇచ్చి మహిళా మండలి మరిపించి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓట్లు వేయించుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ మహిళా మణుల దగ్గరకి వస్తే కనుక రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాన్ని వివరించి తెలియజేసి రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ను చిత్తుచిత్తుగా ఓడించడానికి సన్నద్ధం చేస్తామని మహిళా మణుల తో ఆకునమోని చంద్రయ్య యాదవ్ సామాజిక నాయకులు





## పలు శుభకార్యాలకు హాజరైన మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల

**గద్వాల (ప్రజా జ్యోతి) నవంబర్ 24:**గద్వాల జిల్లా బి ఆర్ఎస్ పార్టీ నియజకవర్గ ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు బాసు శ్యామల గద్వాల నియోజకవర్గంలో గట్టు మండలం పెంచకలపాడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంగడి బసవరాజ్ మనవడు నామకరణ మహోత్సవానికి గట్టు మండల కేంద్రంలో మిలిటరీ లక్ష్మన్న నూతన గృహప్రవేశానికి హాజరై,వారికి శుభాకాంక్షలు తెలిపారు. శెట్టిఆత్మకూరు గ్రామంలో జన్మదిన వేడుకకు హాజరై,చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పటేల్ జనార్దన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి ఎస్.మహేశ్వరి రాము నాయుడు,బిఆర్ ఎస్ పార్టీ వెంకటేష్, రాయపురం వీరేష్,వెంకటేష్ నాయుడు,డ్యామ్ శ్రీను,బాసు, గోపాల్,తిమ్మప్ప గౌడ్, కొళాయి భాస్కర్, ఎల్కూర్ రమేష్,మధు, గంగాధర్, రమేష్,మధు,శంకర్, నాయుడు, నరసింహులు,గోవిందు, వెంకటేష్,నరేష్, చాకలిశ్రీనివాసులు, అఖిల్,రవి, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ మండల గ్రామ పంచాయతీ సర్పంచ్ రిజర్వేషన్లు

కొల్లాపూర్ నవంబరు 24 ప్రజా జ్యోతి కొల్లాపూర్ మండలంలో 18 గ్రామ పంచాయతీల సర్పంచ్ రిజర్వేషన్లు అధికారులు ఖరారు చేశారు. 1.ఎస్ టి జనరల్ బోడబండ తండా అమరగిరి.2 ఎస్టీ మహిళ లక్ష నాయక్ తండ.3 జనరల్ బోయల పల్లి.4 బీసీ మహిళ తాళ నరసింహపురం.5 ఎస్సీ జనరల్ జవాయిపల్లి. మాచినేనిపల్లి.6 ఎస్సీ మహిళ ఎల్లూరు. సోమశిల.7 జనరల్ కుడికిల్ల. నార్లాపూర్. రామాపురం. సింగోటం. అంకిరావుపల్లి.8 జనరల్ మహిళ మొల చింతలపల్లి. ముక్కిడిగుండం.చింతలపల్లి. ఎన్నంబెట్ల.కొల్లాపూర్ మండల లో ఉన్న 18 గ్రామ పంచాయతీల సర్పంచ్ రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి.




# విద్యార్థులకు డిజిటల్ పాఠ్యపుస్తకాల పంపిణీ





**-విద్యార్థుల కోసం కొత్త డిజిటల్ పాఠాలు**

**-పార్లమెంట్ సభ్యుడు డాక్టర్. మల్లు రవి**

**నాగర్ కర్నూల్ : నవంబర్ 24 ప్రజా జ్యోతి**

పదవ తరగతి విద్యార్థుల జీవితంలో అత్యంత కీలక ముఖ్యమైన దిశ అని,భవిష్యత్ ఉన్నత చదువులకు,వృత్తి జీవితానికి పదవ తరగతి పునాది వంటిది అని,విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకొని బలమైన పునాదులు వేసుకోవాలని పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నాగర్ కర్నూల్,వనపర్తి, గద్వాల జిల్లాల్లో పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సి.ఎస్.ఆర్ ద్వారా ఢిల్లీకి చెందిన అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఐఐఎఫ్ఎస్ ఎల్ కంపెనీ ద్వారా క్యూ ఆర్ కోడ్ తో ప్రత్యేక స్టడీ మెటీరియల్ ను రూపొందించి విద్యార్థులకు అందిస్తున్నట్లు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి తెలిపారు. సోమవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,ఎమ్మెల్యేలు డా.రాజేష్ రెడ్డి, రెడ్డి,యన్నం శ్రీనివాసరెడ్డిలతో కలిసి జిల్లాలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు క్యూఆర్ కోడ్ స్టడీ మెటీరియల్ ను పార్లమెంట్ సభ్యులు మల్లు రవి అందజేశారు.ఈ సందర్భంగా మల్లురవి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకొని,భవిష్యత్తుకు ఉన్నత చదువులకు పునాదులు వేసుకోవాలని ఆయన సూచించారు.డిజిటల్ తరగతుల ద్వారా పొందిన అవగాహనను మరింత బలోపేతం చేసేలా,పాఠ్యాంశాల్లోని భావనలను సులభంగా అర్థమయ్యేలా ఆంగ్లం,తెలుగు మాధ్యమాల్లో ఈ మెటీరియల్ రూపొందిచడం జరిగిందని అన్నారు. ప్రస్తుతానికి ఈ స్టడీ మెటీరియల్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభనుకనబరిచి జిల్లాకు రాష్ట్రస్థాయిలో మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఆంగ్ల మాధ్యమంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు మాతృభాషలో సాంకేతిక పదాలు నేర్చుకోవడానికి బహుబాషా నిఘంటువును రూపొందించామని, భౌతిక,రసాయన శాస్త్రం,జీవశాస్త్రం సాంఘిక శాస్త్రాల్లోని సాంకేతిక పదాలను ఆంగ్లం,తెలుగు, హిందీ బాషల్లో రూపొందించామని,ఇది ప్రాథమిక పరిభాషపై ప్రావీణ్యం పొందడం,ప్రశ్నాపత్రాల్లో ఏకరూపతను పాటించడానికి,అనువాదంలో అస్పష్టత నివారణకు దోహదపడుతుందన్నారు. వివిధ భాషలను నేర్చుకోవాలనుకునే ఆసక్తి ఉన్న వారికి బహుభాషా నిఘంటువు ఎంతగానో ఉపయోగపడుతుందని స్టడీ మెటీరియల్ రాష్ట్ర స్థాయిలో మరో మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఎంపీ నిధులన్నీ ప్రభుత్వ పాఠశాలలు సంక్షేమ వసతి గృహాలకే ఖర్చు చేస్తున్నానని,తన నియోజకవర్గ పరిధిలో విద్యార్థులకు సమస్యలు లేకుండా వసతులు కల్పించేలా విద్యాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల విద్యాభిన్నతికేతన తొలి ప్రాధాన్యత ఇస్తున్నానని,ప్రత్యేకంగా మూత్రశాలలు, వంట గదులు,క్రీడా మైదానాలు మౌలిక వసతులను సమకూర్చనున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపేలా ఈ డిజిటల్ పుస్తకాన్ని సద్వినియోగం చేసుకోవాలని,దేశ స్థాయి పోటీ పరీక్షల ప్రతిభలో జిల్లా విద్యార్థులు రాణించాలని మల్లు రవి ఆకాంక్షించారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి విద్యాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని వారు రూపొందించిన డిజిటల్ పుస్తకాన్ని నేడు ప్రింట్ చేసి విద్యార్థులకు అందజేస్తున్నట్లు ఎంపీ తెలిపారు.ఈ కార్యక్రమాన్ని చేపట్టి విద్యారంగానికి తోడ్పడుతున్న సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. పుస్తకాలను అందుకున్న విద్యార్థులు చదువులో ప్రతిభను ప్రదర్శించి మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి ప్రత్యేక చొరవతో సి.ఎస్.ఆర్ ద్వారా పదవ తరగతి విద్యార్థుల విద్య అభ్యున్నతికి అవసరమయ్యేలా డిజిటల్ స్టడీ మెటీరియల్ రూపొందించి విద్యార్థులకు అందించడం చాలా సంతోషించదగ్గ విషయమని ఎంపీ మల్లు రవిని అభినందించారు. విద్యార్థుల ప్రతిభ రాష్ట్ర అభివృద్ధికి కీలకమని పపదో తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో మంచి రానున్న పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచాలని,పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక క్యూఆర్ కోడ్ తో అందజేసిన పుస్తకాలను అందిపుచ్చుకొని మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పుస్తకాలను ఎలా వినియోగించుకోవాలో ఏ విధమైన పాఠ్యాంశాలను సలహాలు సూచనలను ఎలా నేర్చుకోవాలనే అంశంపై విద్యార్థులకు వివరించారు.ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో రాణించేలా పదోతరగతి కీలక దశ అని పదో తరగతి అత్యుత్తమ స్థాయిలో రాణించేందుకు విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా చదువుపై ప్రత్యేక దృష్టి వహించాలని కలెక్టర్ సూచించారు.నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల విద్యా అభ్యున్నతి లక్ష్యంగా నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని,అదేవిధంగా నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కృషితో సి ఎస్ ఆర్ ద్వారా విద్యార్థులకు విలువైన డిజిటల్ స్టడీ మెటీరియల్ను అందజేయడం జరుగుతుందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానంలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. క్యూఆర్ కోడ్ ద్వారా పాఠ్యాంశాలను విద్యార్థులు నివృత్తి చేసుకునేలా పుస్తకాలను రూపొందించిన మహబూబ్ నగర్ శాసనసభ్యులు యన్నం శ్రీనివాస్ రెడ్డిని సందర్భంగా ప్రత్యేకంగా ఎమ్మెల్యే అభినందించారు.మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులను ద్దేశించి మాట్లాడుతూ పలువురు విద్యార్థులను వివిధ అంశాలపై ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు.ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డిసిసిబి అధ్యక్షులు మావిళ్ళ విష్ణువర్ధన్ రెడ్డి,కంపెనీ సీఎండీ జయశంకర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, అదనపు కలెక్టర్ పి.అమరేందర్,ఐఐఎఫ్ సి ఎల్ కంపెనీ ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.